క్లుప్తంగా

ఉద్యోగ విరమణ సత్కారం


పోలీసులను సత్కరిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

తిరుపతి క్రైమ్ : జిల్లాలో ఉద్యోగ విరమణ పొందిన ఐదుగురు పోలీసులను మంగళవారం తిరుపతి పోలీస్ అతిథిగృహంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఘనంగా సత్కరించారు. తిరుపతి రూరల్ ఎస్‌ఐ మూర్తి, పుత్తూరు ఏఎస్‌ఐ డీబీ రాజు, ఏఆర్ ఎస్‌ఐ రవి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, వెస్ట్ కానిస్టేబుల్ నిర్మల సేవలను కొనియాడారు. సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలని, ఎలాంటి అవసరం వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. అందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని వెల్లడించారు.

వేధింపులపై విచారణకు డిమాండ్


ఆవేదన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

తిరుపతి సిటీ : ఎస్వీయూ డీఈ తాండవకృష్ణ వేధింపులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఏఈ శ్రీనివాసరావు, ఇతర ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఏఈ మాట్లాడుతూ తాండవ కృష్ణ డీఈగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తమను తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నారని ఆరోపించారు. వర్సిటీ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అసత్యాలు చెప్పి తమపై కక్ష సాధింపులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులందరూ సమష్టిగా ఉద్యమ బాట పట్టక ముందే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

కొలుకలూరి ఇనాక్‌కు సత్కారం


ఇనాక్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

తిరుపతి రూరల్ : తిరుపతికి చెందిన రచయిత, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలుకలూరి ఇనాక్‌ను మంగళవారం పద్మావతి మహిళా వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వీసీ ఉమ, రిజిస్ట్రార్ రజని, అధ్యాపకులు కొలుకలూరి మధు జ్యోతి, యువశ్రీ,, లక్ష్మీప్రియ, రేవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరాజులుకు సన్మానం


దేవరాజులు దంపతులను సత్కరిస్తున్న కళాకారులు

తిరుపతి కల్చరల్ : సమాజ హితం కోసం అనేక రచనలు చేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు దేవరాజులు పుట్టినరోజును పురస్కరించుకుని మంగళవారం ఆయనను రాయలసీమ రంగస్థలి కళాకారులు ఘనంగా సత్కరించారు. రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఏడు పదుల వయసులోనూ రోజూ పిల్లలకు భగవద్గీత శ్లోకాలను నేర్పించడం అభినందనీయమన్నారు. కళాకారులు కేఎస్ రాజా, సోము ఉమాపతి, జ్ఞానమ్మ, రాజేంద్ర, రాజశేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, పురోహితుడు సురేష్ స్వామి పాల్గొన్నారు.

పవిత్రోత్సవాలకు అంకురార్పణ


అంకురార్పణ నిర్వహిస్తున్న అర్చకులు

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజస్వామి పవిత్రోత్సవాలకు మంగళవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు ఉత్సవాలను వేడుకగా జరిపించనున్నారు.

కలెక్టర్‌తో బెస్త కార్పొరేషన్ చైర్మన్ భేటీ


కలెక్టర్‌ను సత్కరిస్తున్న శ్రీధర్

తిరుపతి అర్బన్ : కలెక్టర్ వెంకటేశ్వర్‌ను బెస్త కార్పొరేషన్ చైర్మన్ బి.శ్రీధర్ మంగళవారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

నాగార్జునకు డాక్టరేట్



తిరుపతి సిటీ : ఎస్వీయూ ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థి నాగార్జునకు డాక్టరేట్ ప్రదానం చేశారు. థీమాటిక్ కర్సనస్స్ ఇన్ ది సెలెక్ట్ షార్ట్ స్టోరీస్ ఆఫ్ గైడీ మపాస్ అనే అంశంపై ఆచార్య పి.కుసుమ హరినాథ్ మార్గదర్శకత్వంలో ఆయన పరిశోధన పత్రాలు సమర్పించారు.


వైఎస్సార్ కాలనీలో..


చంద్రగిరిలో..


నెన్నూరులో..


కొర్లగుంటలో..


మంగళం బీటీఆర్ కాలనీలో..


తిరుచానూరులో అన్నదానం


పాకాలలో అన్నదానం చేస్తున్న మోహిత్‌రెడ్డి


అన్నమయ్య సర్కిల్‌లో..

వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న భూమన, ఎమ్మెల్సీ సిపాయి, మేయర్ శిరీష, అభినయ్‌రెడ్డి తదితరులు



మది నిండా.. మహానేత

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శ్రీకాళహస్తి.. సత్యవేడు నియోజకవర్గాల్లో వాడవాడలా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలకు అన్నదానం చేసి మహానేతకు అంజలి ఘటించారు. రైతుబాంధవుడి సంక్షేమ సుపరిపాలను స్మరించుకుని జోహార్లర్పించారు. ప్రజారోగ్య రక్షకుడికి దార్శనికతను వేనోళ్ల కొనియాడారు. విద్యార్థుల ఉన్నత భవితకు బాటలు వేసిన మహనీయుని ముందుచూపును కీర్తించారు.

- మరువలేని సేవా శిఖరం
- చెరగని సంక్షేమ సంతకం
- సుపరిపాలన ఆదర్శనీయం
- వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించిన ప్రజానీకం

తిరుపతి అర్బన్/ తిరుపతి సిటీ/ తిరుపతి రూరల్/ తిరుపతి మంగళం/ చంద్రగిరి/ పాకాల/ రామచంద్రాపురం : పేదల గుండె చప్పుడు వైఎస్ రాజశేఖర రెడ్డి అని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నేతలు కొనియాడారు. వైఎస్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం తిరుపతి, సత్యవేడు నియోజకవర్గాల్లో ఆయన విగ్రహాలకు నివాళులర్పించారు. తిరుపతిలోని తుడా కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ చిత్తూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మేయర్ శిరీష, పార్టీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త అభినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ క్రమంలోనే పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా అభిమానులు రక్తదానం చేశారు. పేదలకు భోజనం పంపిణీ చేశారు.

తిరుపతి రూరల్‌లో..

కుంట్రపాకం గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నివాళులర్పించారు. సర్పంచ్ శుభాపద్మనాభరెడ్డి, కరమల వల్లీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 14 మంది రక్తదానం చేశారు. నేతలు అవినాష్‌రెడ్డి, జి. రఫీ, భరత్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, ఆర్.కిషోర్, చంద్రశేఖర్‌రెడ్డి, బి.చిన్నబాబుపాల్గొన్నారు. అలాగే చిగురువాడలో వైఎస్ వర్ధంతి నిర్వహించారు. ఉప సర్పంచ్ మోహనరామిరెడ్డి, నేతలు ముచ్చేలి ధరణీకుమార్‌రెడ్డి, ముచ్చేలి కిరణ్ కుమార్‌రెడ్డి, మునీశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీలు, విడుదల మాదవరెడ్డి, వేముల యశోద, నేతలు అవిలాల లోకనాథరెడ్డి, చిన్నియాదవ్, శశిధర్‌రెడ్డి, దామినేటి కేశవులు, శ్రీరాములు, చెంచుమోహన్ యాదవ్, శెల్వం, తులసీరెడ్డి, వినోద్ రెడ్డి, హేమంత కుమార్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, ఢిల్లీరెడ్డి, బుజ్జిబాబు, శెల్వం, శివశంకర్‌రాజు, నారాయణరెడ్డి, బత్తల గోపి, తుంటి సుధా యాదవ్, మల్లెమొగ్గల ఉమాపతి, లక్ష్మయ్య, ప్రకాష్, భానుకుమార్‌రెడ్డి, యోగానంద రెడ్డి, ఎద్దుల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. సి.మల్లవరం గ్రామంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. సర్పంచ్ మొక్కల భారతీ తిమ్మారెడ్డి, సిద్ధారెడ్డి, మల్లారపు వాసు హాజరయ్యారు. అలాగే ఓటేరు పంచాయతీలో సర్పంచ్ లక్ష్మీ రాజ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు.

ఎస్వీయూలో..

ఎస్వీయూలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎం.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. నేతలు ముని, సతీష్‌రెడ్డి, సాయి, లిఖిత్, హేమంత్, మహేష్ పాల్గొన్నారు

చంద్రగిరిలో..

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని టవర్ క్లాక్ వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు ఒంటి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుమారు 500 మందికి అల్పాహారం పంపిణీ చేశారు.

వైఎస్సార్ పరిపాలన భవనం వద్ద..

ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీలోని వైఎస్సార్ పరిపాలనా భవనం ఎదుట వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రదీప్ కుమార్‌తో కలసి మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ రైతు బాంధవుడిగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. నేతలు మణి, పార్థసారథి, మోహన్ రెడ్డి, వెంకటేష్, ధర్మేంద్ర, కిరణ్ పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో..

నెన్నూరు, పీవీ పురం, అనుప్పల్లెలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. నెన్నూరులో 250 మందికి అన్నదాన చేశారు.

కొర్లగుంటలో..

కొర్లగుంటలోని వైఎస్సార్ విగ్రహానికి టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, కార్పొరేటర్ పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, నేతలు చిమట రమేష్, దొడ్డారెడ్డి మురళీరెడ్డి పాలాభిషేకం చేశారు. బాలాజీ, నారాయణరెడ్డి, హరికృష్ణారెడ్డి, ప్రసాద్, నాధమునిరెడ్డి, రాము, ప్రసాద్, వెంకటేష్, హరి, సుధ పాల్గొన్నారు.

మంగళంలో...

సప్తగిరినగర్, రణధీర్‌పురం పంచాయతీలలో మంగళవారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. నేతలు పీఎం లక్ష్మీనారాయణ, వి.అశోక్‌కుమార్‌రెడ్డి, షేక్ రజాక్, మహ్మద్‌ఖాసీమ్ బాషా, వి.మురుగేష్, మహేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కుమారి, సుధాకర్‌రెడ్డి, ముని, దేవరాజులు, మోహన్ పాల్గొన్నారు.

తిరుచానూరులో..

వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రామచంద్రారెడ్డితోపాటు ఎంపీటీసీ సభ్యుడు నరేష్‌రెడ్డి నేతృత్వంలో వెయ్యిమందికి అన్నదానం చేశారు.


పేదలకు అన్నదానం చేస్తున్న భూమన అభినయ్‌రెడ్డి, మేయర్ శిరీష, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మల్లం రవిచంద్రారెడ్డి


వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి


చిగురువాడలో..


కుంట్రపాకంలో రక్తదానం


ఓటేరులో పేదలకు అల్పాహారం పంపిణీ


ఎస్వీయూలో..

పాకాలలో..

ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఆర్.జయదేవ్‌నాయుడు, ఎంపీపీ లోకనాథం, నేతలు కపిలేశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, మునీర్ పాల్గొన్నారు.

ఎస్వీయూ ప్రధాన ద్వారం వద్ద

వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వి.హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు.

అన్నమయ్యసర్కిల్‌లో..

వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు చిట్టిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు.

నోటీస్ బోర్డు

- శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా ఉదయం 10గంటలకు పవిత్ర ప్రతిష్ఠ, 11 గంటలకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5 గంటలకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు
- టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్వేత భవనంలో ఉదయం 9 గంటల నుంచి హరికథ వైభవంపై ఉచిత శిక్షణ.
- తిరుపతి ప్రశాంతతను కాపాడాలని కోరుతూ బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్యభవన్‌లో ఉదయం 10 గంటలకు వామపక్షాల రౌండ్‌టేబుల్ సమావేశం.

త్వరితగతిన 'లక్ష్మీపురం' సుందరీకరణ

తిరుపతి తుడా : లక్ష్మీపురం కూడలి సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేషన్ కమిషనర్ మౌర్య ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదుల మేరకు మాస్టర్ ప్లాన్ రోడ్లు, పద్మావతీపురం, లక్ష్మీపురం కూడలి సుందరీకరణ పనులను అధికారులతో కలసి మంగళవారం పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ లక్ష్మీపురం కూడలిని ఆకర్షణీయంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. తొండమాన్ చక్రవర్తి, హీరో హోండా షోరూమ్ సమీపంలోని మాస్టర్ ప్లాన్ రోడ్లను తిరుచానూరు బైపాస్ రోడ్డులో కలిపేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించామని వివరించారు. ఎస్ఈ శ్యామ్‌సుందర్, ఎంఈ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ పాల్గొన్నారు.

మాజీ ఉప సర్పంచ్ మృతి


రామచంద్రారెడ్డి (ఫైల్)

చంద్రగిరి : మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతీ దిగువరెడ్డివారిపల్లె మాజీ ఉప సర్పంచ్ చిన్నకాళప్పగారి రామచంద్రారెడ్డి (58) మంగళవారం కన్నుమూశారు. ఉదయం 10 గంటలకు అస్వస్థతకు గురికావడంతో కుటుంబీకులు వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. రామచంద్రారెడ్డి గతంలో జర్నలిస్ట్‌గా సైతం సేవలందించారు. ఆయన హఠాన్మరణంపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని కుమారుడు గగన్‌కుమార్ ఇచ్చిన వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేసుకున్నారు.

సిరులతల్లి సేవలో కేంద్ర అధికారి


ఆలయం వెలుపల ఎంఎస్ బిట్టా

చంద్రగిరి : తిరుచానూరు పద్మావతీదేవిని మంగళవారం ఆల్ ఇండియా యాంటీ టెర్రరిస్ట్ ఫ్రంట్ చైర్మన్ ఎంఎస్ బిట్టా సేవించుకున్నారు. ఆయనకు ఆలయ డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

సమస్యల పరిష్కారానికి వినతి


రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందిస్తున్న నేతలు

చంద్రగిరి : ఆప్కాస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎస్వీ వెటర్నరీ వర్సిటీ రిజిస్ట్రార్ వినూకి మంగళవారం ఆప్కాస్ యూనియన్ నేతలు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఆప్కాస్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అందించాలని, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. నాలుగేళ్లుగా వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికితోడు రేషన్ కార్డు, పింఛన్, ఇతర పథకాలు అందక తీవ్రంగా ఇబ్బందిపడుతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు చిన్న బాబు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జయచంద్ర, వెటర్నరీ యూనియన్ కార్యదర్శి మునిరాజు, ఉపాధ్యక్షుడు గంగయ్య, నేతలు సుభాన్, నందకిషోర్, బాబు, మురళి నాయుడు, గురు కుమార్ పాల్గొన్నారు.

వాయిదాలు వేస్తే.. పోరాటమే!


కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం అందిస్తున్న అఖిలపక్షం నేతలు

- శెట్టిపల్లె భూ సమస్యపై అఖిలపక్షం నిరసన
- పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

తిరుపతి అర్బన్: శెట్టిపల్లె భూ సమస్యను పరిష్కరించాలని, ఇక నిరీక్షించే ఓపిక లేదని, వాయిదాలు వేస్తే పోరాటానికి దిగుతామని అఖిలపక్షం నేతలు స్పష్టం చేశారు. శెట్టిపల్లె బాధితులతో కలిసి మంగళవారం కలెక్టరేట్ వద్ద అన్ని పార్టీల నేతలు నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. దీనిపై కలెక్టర్ వెంకటేశ్వర్ స్పందిస్తూ ఆగస్టు 24వ తేదీన శెట్టిపల్లె అంశంపై ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు వెల్లడించారు. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అఖిలపక్షం నేతలు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన కేబినెట్ సమావేశంలో శెట్టిపల్లె సమస్యపై చర్చించి పరిష్కారం చూపకపోతే పోరాటం తప్పదన్నారు. అనంతరం కలెక్టరేట్ వెలుపల వైఎస్సార్‌సీపీ నేతలు వెంకటేష్, మల్లం రవిచంద్రారెడ్డి, వాసు యాదవ్, ఇమ్రాన్, పసుపులేటి సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శెట్టిపల్లె భూములను ప్రొసీడింగ్స్ ఇచ్చారన్నారు. బాధితులకు రెండు సెంట్ల చొప్పున ప్లాట్లు కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయితే కూటమి సర్కారు 1.5 సెంట్లు మాత్రమే ఇస్తామని చెప్పడం దారుణమని మండిపడ్డారు. వామపక్ష నేతలు వందవాసి నాగరాజు, కందారపు మురళి, పి. మురళి మాట్లాడుతూ శెట్టిపల్లె సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఐదు పర్యాయాలు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌రు మూడుసార్లు, ఎమ్మెల్యే ఆరణి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేతలు పి.అంజయ్య, చిట్టిబాబు, చిన్నం పెంచలయ్య, కె.వేణుగోపాల్, ఎస్.జయచంద్ర, పి.సాయిలక్ష్మి, ఎస్.మాధవ్, పి.బుజ్జి, ఎన్‌డీ శ్రీనివాసులు, ఎ.రాధాకృష్ణ, కె.రాధాకృష్ణ, జె.విశ్వనాథం, ఆర్. హరికృష్ణ, వెంకటరత్నం, నగేష్ పాల్గొన్నారు.